# అక్ష్యుపనిషత్తు

– శ్రీ ముదిగొండ వేంకట జయరామశర్మ

**ఉపోద్ఘాతము :**

**శ్లో॥** యో దేవస్సవితాస్మాకం ధియో ధర్మాది గోచరాః ।
ప్రేరయేత్తస్య యద్భర్గః తద్వరేణ్యముపాస్మహే ॥

ఓమ్ సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అక్ష్యుపనిషత్పరిచయము**

అష్టోత్తరశతోపనిషదన్తర్గత కృష్ణయజుర్వేద సంబంధమైన **'అక్ష్యుపనిషత్తు'** సంఖ్యాపరంగా డెబ్బైరెండవది, చిన్న ఉపనిషత్తు. రెండు అధ్యాయాలు నలభైతొమ్మిది మన్త్రములతో కూడిన ఈ అక్ష్యుపనిషత్తు మొదటి భాగంలో– మహర్షి సాంకృతి ద్వారా చాక్షుష్మతీసౌరవిద్యతోకూడిన సూర్యోపాసన, అనన్తరం ద్వితీయార్ధంలో సూర్యభగవానుడి తత్త్వోపదేశంతో ముగుస్తుంది.

**విషయము**

ఈ ఉపనిషత్తు యందు ప్రథమార్ధంలో – సాంకృతి మహర్షి ఆదిత్యలోకానికి వెళ్ళి, సూర్యభగవానుడను స్తుతించి, (ఉపాసన చేసి). అలాగే త్రిగుణాత్మకమైనటువంటి సత్త్వరజస్తమోగుణములకు **'ఓమ్ సత్త్వాయ నమః, ఓమ్ రజసే నమః, ఓమ్ తమసే నమః'** ఇత్యాదిగ నమస్కరించి, ఆ తరువాత 'బృహదారణ్యక ఉపనిషత్తులో' చెప్పబడిన

**– ఓమ్ అసతో మా సద్గమయ । తమసోమా జ్యోతిర్గమయ । మృత్యోర్మా అమృతం గమయ ।** అసత్యము నుండి సత్యము వైపు నడిపించుట, అన్ధకారము నుండి వెలుగువైపు నడిపించుట, మృత్యువు నుండి అమృతత్త్వం వైపు పయనించుట...... మొదలగు 'బృహదారణ్యకశ్రుతి' వాక్యాలను (ఈ ఉపనిషత్తులో కూడా) ఉదహరిస్తూ, అలాగే సూర్య భగవానుడు సత్యాన్ని దర్శింప చేస్తాడు, అజ్ఞానాన్ని దహింపచేస్తాడు, వేలకిరణలాతో ప్రకాశించే సూర్యభగవానుడు వందలకొలదీ దిక్కులకు కాంతిని ప్రకాశింప చేస్తాడు, అటువంటి సూర్యభగవానుడే అస్మదాదులందరికీ (జనులందరికీ) జీవనశక్తి, అతడే హంస స్వరూపుడు. ఈ విధంగా మహర్షి సాంకృతి 'చాక్షుష్మతీ సౌరవిద్య' చేత ఉపాసన చేయగా, చాక్షుష్మతీ సౌరవిద్యచేత స్తుతింపబడిన సూర్యభగవానుడు సుప్రీతుడై – ఎవరైతే ఈ 'చాక్ష్మష్మతీ సౌరవిద్యను' నిత్యము ఉపాసన చేస్తారో అటువంటి వారికి చాక్షుష (అక్షి) సంబంధమైనటువంటి రోగాలు (కంటిరోగాలు) ఉండవు. అదియేకాక వారి వంశంలో (కులంలో) ఎవరూకూడా అంధులు ఉండరని, అలాగే ఎనిమిదిమంది బ్రాహ్మణులకు ఈ 'చాక్ష్మష్మతీ విద్యను' ప్రబోధిస్తే వారు ఈ విద్యలో పరిపూర్ణులు అగుదురు, మరియూ తెలుసుకున్నవారు కూడ మహిమాన్వితులు అగుదురని సూర్యభగవానుడు మహర్షి సాంకృతిని గూర్చి ఉపదేశించినట్లు ఈ **'అక్ష్యుపనిషత్తు'** తెలుపుతోంది.

ఇక ఈ **'అక్ష్యుపనిషత్తు'** యొక్క ద్వితీయార్ధంలో మహర్షి సాంకృతి సూర్యభగవానుడను గూర్చి – **'భగవన్! బ్రహ్మ విద్యాం మే బ్రూహేతి.'** బ్రహ్మవిద్యను నాకు అనుగ్రహించమని కోరగా, సూర్యభగవానుడు సాంకృతి మహర్షికి బ్రహ్మవిద్యను ఉపదేశించడమే ద్వితీయార్ధంలో (మిగతాగ్రన్థంలో) చెప్పబడుచున్నది.

**సాంకృతే! శృణు వక్ష్యామి తత్త్వజ్ఞానం సుదుర్లభమ్ ।**
**యేన విజ్ఞాత మాత్రేణ జీవన్ముక్తో భవిష్యసి ॥**

అని ఈ ప్రకారంగా సూర్యభగవానుడు సాంకృతి మహర్షికి బ్రహ్మవిద్యను ఏడుదశలుగా **యత్సప్తభూమికావిద్యావేద్యానన్దకలేవరమ్...** అని యోగశాస్త్ర (భూమికా పద్ధతి) విధానము చేత ఉపదేశిస్తూ – ఓ సాంకృతి మహర్షి! వినుము! తత్వజ్ఞానాన్ని తెలుసుకొనుట చాలా కష్టసాధ్యమే, ఐనా నీకు మోక్షవిద్యను ఉపదేశిస్తాను, నీవు (మహర్షి సాంకృతి). ఈ శరీరంతోనే జీవన్ముక్తుడవు కాగలవు, దీనికి కావలిసిన యోగశాస్త్ర భూమికలను వివరిస్తాను అన్ని సూర్య భగవానుడు ఉపదేశిస్తూ – ఎవరైతే సంసార సాగరాన్ని దాటాలని, భవబంధాలకు దూరంగా ఉండాలని అనుకుంటారో అటువంటివారికి సాధన చతుష్టయ సంపత్తి ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుంది, కానీ అది బహుదుర్లభము. శ్రుతి ఈ విధంగా చెబుతోంది – **దుర్లభం త్రయమేవైతత్ మనుష్యత్వం, ముముక్షత్వం, మహాపురుషసంశ్రయః.** అనగా మానవజన్మ లభించటము, ముక్తిపొందాలనే ఉత్కటేచ్ఛా, సద్గురు సమాశ్రయణము ఈ మూడూ లభించుట బహు కష్టసాధ్యము. మరియూ మనస్సుచేత, వాక్కుచేత, కర్మలచేత ఇతరుల యందు ఋజుప్రవర్తనతో ఉండుట, అలాగే సత్సాంగత్యము, సద్విచారణ అనగా మోక్షశాస్త్ర విచారణ, సాధుశాస్త్రాధ్యయనంవల్ల సత్యాన్ని గ్రహించటము, **నాఽహం కర్తా న భోక్తా న చ భాధ్యో న చ భాధకః** అని శ్రుతి చెప్పినట్లు నేను కర్తను కాదు, నేను భోక్తను (అనుభవించేవాడను) కాను, నేను బాధ్యుడను కాను, నేను బాధకుడును కాను. అలాగే ప్రాకృత కర్మలను అనుసరించే సుఖదుఃఖాదులు అన్నీ కూడా ప్రాప్తిస్తున్నాయి **'సర్వమీశ్వరాధీనమేవ వా'** అని చెప్పినట్లుగా కానీ ప్రాప్తిస్తున్నాయి అని తెలుసుకొనుట. అలాగే అరిషడ్వర్గాలను–సర్పము తన యొక్క కుబుసాన్ని వదిలినట్లు త్యజించుట, అదేవిధంగా శాస్త్ర గురు సజ్జన సేవ చేత చిత్తశుద్ధిని పొందుట, ఈ క్రమంలో దేహాత్మభ్రాంతి తొలగిన పిదప – నిత్య శుద్ధ బుద్ధ ముక్త సచ్చిదానంద స్వరూపుడైన వాసుదేవుడను నేనే అనే తత్త్వజ్ఞానం కలుగుట మోక్షప్రాప్తి.

**'ప్రజ్ఞానఘనమానన్దమ్ బ్రహ్మాస్మీతి'** జీవబ్రహ్మైక్యం నిత్యానందాత్మకం అయినటువంటి కైవల్యమోక్ష ఫలప్రాప్తి పర్యవసన్నమగునని సూర్యభగవానుడు సాంకృతి మహర్షికి ఉపదేశించినట్లు ఈ 'అక్ష్యుపనిషత్తు' తెలుపుతోంది.

**ఉపసంహారము**

జీవన్ముక్తులైన వారికి – కర్తృత్వభోక్తృత్వములు మొదలుగాకల దుఃఖనివృత్తి వలన నిత్యనందాత్మక కైవల్యముక్తిని పొందుటయే పరమ ప్రయోజనమ్. ఎట్లాగైతే 'పుత్రకామేష్టి యాగమును' ఆచరించుట వలన పుత్రప్రాప్తి, వాణిజ్యము మొదలగు వాటి చేత–విత్తప్రాప్తి (ధనప్రాప్తి) 'జ్యోతిష్టోమ యాగము' చేత–స్వర్గప్రాప్తి, అట్లే పురుషప్రయత్నంచేత వేదాన్తశ్రవణాది జనిత సమాధిచేత జీవన్ముక్తిత్వాన్ని పొందుట (సాధించుట) ప్రయోజనమ్ — **'సర్వవాసనా క్షయాత్'** అని చెప్పినట్లుగా. చివరగా ఈ అక్ష్యుపనిషత్తు — ఇహ పరములను రెండింటిని గూర్చి (చాక్షుష్మతీ సౌరవిద్యను గూర్చి మరియూ యోగభూమికాపద్ధతిననుసరించి తత్త్వజ్ఞానాన్నిగూర్చి) చెప్పటం వలన జనసామాన్యానికి కూడా ఉపయోగదాయకమగును.

స్వస్తి

# అక్ష్యుపనిషత్

శ్లో. యత్సప్తభూమికావిద్యావేద్యానందకలేవరం ।
వికలేవరకైవల్యం రామచంద్రపదం భజే ॥

ఓం సహ నావవతు సహ నౌ భునక్తు సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అక్ష్యుపనిషత్ ప్రారంభః**

హరిః ఓం ॥

అథ హ సాంకృతిర్భగవానాదిత్యలోకం జగామ ।
తమాదిత్యం నత్వా చాక్షుష్మతీవిద్యయా
తమస్తువత్ । ఓం నమో భగవతే శ్రీసూర్యా
యాక్షితేజసే నమః । ఓం ఖేచరాయ నమః ।
ఓం మహాసేనాయ నమః । ఓం తమసే నమః ।
ఓం రజసే నమః । ఓం సత్త్వాయ నమః ।
ఓం అసతో మా సద్గమయ । తమసో మా జ్యోతిర్గమయ ।
మృత్యోర్మాఽమృతం గమయ । హంసో భగవాఞ్ఛుచిరూపః ప్రతిరూపః । విశ్వరూపం
ఘృణినం జాతవేదసం హిరణ్మయం జ్యోతీరూపం తపంతం ।
సహస్రరశ్మిః శతధా వర్తమానః పురుషః
ప్రజానాముదయత్యేష సూర్యః । ఓం నమో
భగవతే శ్రీసూర్యాయాదిత్యాయాక్షితేజసేఽహోవాహిని
వాహిని స్వాహేతి । ఏవం చాక్షుష్మతీవిద్యయా స్తుతః

శ్రీసూర్యనారాయణః సుప్రీతోఽబ్రవీచ్చాక్షుష్మతీ
విద్యాం బ్రాహ్మణో యో నిత్యమధీతే న తస్యాక్షిరోగో
భవతి । న తస్య కులేఽన్ధో భవతి । అష్టౌ
బ్రాహ్మణాన్గ్రాహయిత్వాథ విద్యాసిద్ధిర్భవతి ।
య ఏవం వేద స మహాన్భవతి ॥
అథ హ సాంకృతిరాదిత్యం పప్రచ్ఛ భగవన్ బ్రహ్మవిద్యాం మే బ్రూహీతి ।

**తమాదిత్యో హోవాచ**

సాంకృతే శృణు వక్ష్యామి తత్త్వజ్ఞానం సుదుర్లభం ।
యేన విజ్ఞాతమాత్రేణ జీవన్ముక్తో భవిష్యసి ॥ ॥ 1 ॥

సర్వమేకమజం శాంతమనంతం ధ్రువమవ్యయం ।
పశ్యన్భూతార్థచిద్రూపం శాంత ఆస్వ యథాసుఖం ॥ ॥ 2 ॥

అవేదనం విదుర్యోగం చిత్తక్షయమకృత్రిమం ।
యోగస్థః కురు కర్మాణి నీరసో వాథ మా కురు ॥ ॥ 3 ॥

విరాగముపయాత్యంతర్వాసనాస్వనువాసరం ।
క్రియాసూదారరూపాసు క్రమతే మోదతేఽన్వహం ॥ ॥ 4 ॥

గ్రామ్యాసు జడచేష్టాసు సతతం విచికిత్సతే ।
నోదాహరతి మర్మాణి పుణ్యకర్మాణి సేవతే ॥ ॥ 5 ॥

అనన్యోద్వేగకారీణి మృదుకర్మాణి సేవతే ।
పాపాద్బిభేతి సతతం న చ భోగమపేక్షతే ॥ ॥ 6 ॥

స్నేహప్రణయగర్భాణి పేశలాన్యుచితాని చ ।
దేశకాలోపపన్నాని వచనాన్యభిభాషతే ॥ ॥ 7 ॥

మనసా కర్మణా వాచా సజ్జనానుపసేవతే ।
యతః కుతశ్చిదానీయ నిత్యం శాస్త్రాణ్యవేక్షతే ॥ ॥ 8 ॥

తదాసౌ ప్రథమామేకాం ప్రాప్తో భవతి భూమికాం ।
ఏవం విచారవాన్యః స్యాత్సంసారోత్తరణం ప్రతి ॥ ॥ 9 ॥

స భూమికావానిత్యుక్తః శేషస్త్వార్య ఇతి స్మృతః ।
విచారనామ్నీమితరామాగతో యోగభూమికాం ॥ ॥ 10 ॥

శ్రుతిస్మృతిసదాచారధారణాధ్యానకర్మణః ।
ముఖ్యయా వ్యాఖ్యయాఖ్యాతాంశ్రయతి శ్రేష్ఠపండితాన్ ॥ ॥ 11 ॥

పదార్థప్రవిభాగజ్ఞః కార్యాకార్యవినిర్ణయం ।
జానాత్యధిగతశ్చాన్యో గృహం గృహపతిర్యథా ॥ ॥ 12 ॥

మదాభిమానమాత్సర్యలోభమోహాతిశాయితాం ।
బహిరప్యాస్థితామీషత్యజత్యహిరివ త్వచం ॥ ॥ 13 ॥

ఇత్థంభూతమతిః శాస్త్రగురుసజ్జనసేవయా ।
సరహస్యమశేషేణ యథావదధిగచ్ఛతి ॥ ॥ 14 ॥

అసంసర్గాభిధామన్యాం తృతీయాం యోగభూమికాం ।
తతః పతత్యసౌ కాంతః పుష్పశయ్యామివామలాం ॥ ॥ 15 ॥

యథావచ్ఛాస్త్రవాక్యార్థే మతిమాధాయ నిశ్చలాం ।
తాపసాశ్రమవిశ్రాంతైరధ్యాత్మకథనక్రమైః ।
శిలాశయ్యాసనాసీనో జరయత్యాయురాతతం ॥ ॥ 16 ॥

వనావనివిహారేణ చిత్తోపశమశోభినా ।
అసంగసుఖసౌఖ్యేన కాలం నయతి నీతిమాన్ ॥ ॥ 17 ॥

అభ్యాసాత్సాధుశాస్త్రాణాం కరణాత్పుణ్యకర్మణాం ।
జంతోర్యథావదేవేయం వస్తుదృష్టిః ప్రసీదతి ॥ ॥ 18 ॥

తృతీయాం భూమికాం ప్రాప్య బుద్ధోఽనుభవతి స్వయం ॥ ॥ 19 ॥

ద్విప్రకారసంసర్గం తస్య భేదమిమం శ్రుణు ।
ద్వివిధోఽయమసంసర్గః సామాన్యః శ్రేష్ఠ ఏవ చ ॥ ॥ 20 ॥

నాహం కర్తా న భోక్తా చ న బాధ్యో న చ బాధకః ।
ఇత్యసంజనమర్థేషు సామాన్యాసంగనామకం ॥ ॥ 21 ॥

ప్రాక్కర్మనిర్మితం సర్వమీశ్వరాధీనమేవ వా ।
సుఖం వా యది వా దుఃఖం కైవాత్ర తవ కర్తృతా ॥ ॥ 22 ॥

భోగాభోగా మహారోగాః సంపదః పరమాపదః ।
వియోగాయైవ సంయోగా ఆధయో వ్యాధయో ధియాం ॥ ॥ 23 ॥

కాలశ్చ కలనోద్యుక్తః సర్వభావాననారతం ।
అనాస్థయేతి భావానాం యదభావనమాంతరం ।
వాక్యార్థలబ్ధమనసః సామాన్యోఽసావసంగమః ॥ ॥ 24 ॥

అనేన క్రమయోగేన సంయోగేన మహాత్మనాం ।
నాహం కర్తేశ్వరః కర్తా కర్మ వా ప్రాక్తనం మమ ॥ ॥ 25 ॥

కృత్వా దూరతరే నూనమితి శబ్దార్థభావనం ।
యన్మౌనమాసనం శాంతం తచ్ఛ్రేష్ఠాసంగ ఉచ్యతే ॥ ॥ 26 ॥

సంతోషామోదమధురా ప్రథమోదేతి భూమికా ।
భూమిప్రోదితమాత్రోఽన్తరమృతాంకురికేవ సా ॥ ॥ 27 ॥

ఏషా హి పరిమృష్టాంతః సంన్యాసా ప్రసవైకభూః ।
ద్వితీయాం చ తృతీయాం చ భూమికాం ప్రాప్నుయాత్తతః ॥ ॥ 28 ॥

శ్రేష్ఠా సర్వగతా హ్యేషా తృతీయా భూమికాత్ర హి ।
భవతి ప్రోజ్ఝితాశేషసంకల్పకలనః పుమాన్ ॥ ॥ 29 ॥

భూమికాత్రితయాభ్యాసాదజ్ఞానే క్షయమాగతే ।
సమం సర్వత్ర పశ్యంతి చతుర్థీం భూమికాం గతాః ॥ ॥ 30 ॥

అద్వైతే స్థైర్యమాయాతే ద్వైతే చ ప్రశమం గతే ।
పశ్యంతి స్వప్నవల్లోకం చతుర్థీం భూమికాం గతాః ॥ ॥ 31 ॥

భూమికాత్రితయం జాగ్రచ్చతుర్థీ స్వప్న ఉచ్యతే ॥ ॥ 32 ॥

చిత్తం తు శరదభ్రాంశవిలయం ప్రవిలీయతే ।
సత్త్వావశేష ఏవాస్తే పంచమీం భూమికాం గతః ॥ ॥ 33 ॥

జగద్వికల్పో నోదేతి చిత్తస్యాత్ర విలాపనాత్ ।
పంచమీం భూమికామేత్య సుషుప్తపదనామికాం ।
శాంతాశేషవిశేషాంశస్తిష్ఠత్యద్వైతమాత్రకః ॥ ॥ 34 ॥

గలితద్వైతనిర్భాసో ముదితోఽతఃప్రబోధవాన్ ।
సుషుప్తమన ఏవాస్తే పంచమీం భూమికాం గతః ॥ ॥ 35 ॥

అంతర్ముఖతయాతిష్ఠన్బహిర్వృత్తిపరోఽపి సన్ ।
పరిశ్రాంతతయా నిత్యం నిద్రాలురివ లక్ష్యతే ॥ ॥ 36 ॥

కుర్వన్నభ్యాసమేతస్యాం భూమికాయాం వివాసనః ।
షష్ఠీం తుర్యాభిధామన్యాం క్రమాత్పతతి భూమికాం ॥ ॥ 37 ॥

యత్ర నాసన్నసద్రూపో నాహం నాప్యహంకృతిః ।
కేవలం క్షీణమననమాస్తేఽద్వైతేఽతినిర్భయః ॥ ॥ 38 ॥

నిర్గ్రంథిః శాంతసందేహో జీవన్ముక్తో విభావనః ।
అనిర్వాణోఽపి నిర్వాణశ్చిత్రదీప ఇవ స్థితః ॥ ॥ 39 ॥

షష్ఠ్యాం భూమావసౌ స్థిత్వా సప్తమీం భూమిమాప్నుయాత్ ॥ ॥ 40 ॥

విదేహముక్తతాత్రోక్తా సప్తమీ యోగభూమికా ।
అగమ్యా వచసాం శాంతా సా సీమా సర్వభూమిషు ॥ ॥ 41 ॥

లోకానువర్తనం త్యక్త్వా త్యక్త్వా దేహానువర్తనం ।
శాస్త్రానువర్తనం త్యక్త్వా స్వాధ్యాసాపనయం కురు ॥ ॥ 42 ॥

ఓంకారమాత్రమఖిలం విశ్వప్రాజ్ఞాదిలక్షణం ।
వాచ్యవాచ్యకతాభేదాభేదేనానుపలబ్ధితః ॥ ॥ 43 ॥

అకారమాత్రం విశ్వః స్యాదుకారతైజసః స్మృతః ।
ప్రాజ్ఞో మకార ఇత్యేవం పరిపశ్యేత్క్రమేణ తు ॥ ॥ 44 ॥

సమాధికాలాత్ప్రాగేవ విచింత్యాతిప్రయత్నతః ।
స్థూలసూక్ష్మక్రమాత్సర్వం చిదాత్మని విలాపయేత్ ॥ ॥ 45 ॥

చిదాత్మానం నిత్యశుద్ధబుద్ధముక్తసదద్వయః ।
పరమానందసందేహో వాసుదేవోఽహమోమితి ॥ ॥ 46 ॥

ఆదిమధ్యావసానేషు దుఃఖం సర్వమిదం యతః ।
తస్మాత్సర్వం పరిత్యజ్య తత్త్వనిష్ఠో భవానఘ ॥ ॥ 47 ॥

అవిద్యాతిమిరాతీతం సర్వాభాసవివర్జితం ।
ఆనందమమలం శుద్ధం మనోవాచామగోచరం ॥ ॥ 48 ॥

ప్రజ్ఞానఘనమానందం బ్రహ్మాస్మీతి విభావయేత్ ॥ ॥ 49 ॥

॥ ఇత్యుపనిషత్ ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యక్ష్యుపనిషత్ సమాప్తః**